ప్రజా సమస్యలపై
పోరాటమే సీపీఐ లక్ష్యం

4లో..

www.bhadradrinews.com

భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

Bhadradrinews Telugu Daily

తేగడ హైస్కూల్లో
అసంపూర్తి భవనం..

4వ పేజీల్లో

హైదరాబాద్, సంపుటి : 4 సంచిక: 191, గురువారం 13-8-2026 ఎడిటర్ : చెంగపాంగు సైదులు పేజీలు : 6 వేల : 5

Published from Khammam,Circulated by Hyderabad, Karimnagar, adilabad, Nizamabad, Warangal, Nalgonda, Mahabubnagar, Khammam

ఆ 3 అంశాలను ఎజెండా నుంచి తొలగించండి

బీఆర్ఎంబీ సమీక్షలో అంశాలపై తెలంగాణ తీవ్ర అభ్యంతరం

హైదరాబాద్,ఆగస్ట్12 : గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు అజెండాపై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరాలు వ్యక్తం చేసింది. ఈ నెల 18వ తేదీన జీఆర్ఎంబీ 18వ సమావేశం జరగనుంది. తెలంగాణ ప్రాజెక్టులపై మూడు అంశాలు అజెండాలో పెట్టడంపై అభ్యంతరం తెలిపింది. సమ్మక్క బ్యారేజీకి అనుమతులు నిలిపివేయాలనే అంశాన్ని తొలగించాలని

మిగతా 2లో..

'సర్' ధృవీకరణ పత్రంగా ఫ్యామిలీ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు ఒప్పుకోం

- స్పష్టం చేసిన కేంద్ర ఎన్నికల సంఘం
- తెలంగాణలో పెరిగిన పోలింగ్ కేంద్రాలు

హైదరాబాద్ : ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ధ్రువీకరణ పత్రంగా ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ చెల్లదని కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) స్పష్టం చేసింది. ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ జారీపై జులై 25న తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రేషన్

మిగతా 2లో..

కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌పై

తెలంగాణ హైకోర్టు స్టే

హైదరాబాద్ : కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలపై తెలంగాణ హైకోర్టు స్టే విధించింది. చట్టబద్ధత లేకుండా కేవలం జీవోల ద్వారా ఈ పథకాలను అమలు చేస్తున్నారంటూ న్యాయవాది విజయ్ గోపాల్ ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై గతంలో హైకోర్టు విచారణ చేపట్టింది. చట్టసభల్లో తీర్మానం చేయకుండా తీసుకొచ్చిన పథకాలు చెల్లవని విజయ్ గోపాల్ వాదించారు. గత విచారణ సందర్భంగా కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. 4 వారాలైనా ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయలేదని విజయ్ గోపాల్

మిగతా 2లో..

గోదావరి జలాల గరిష్ట వినియోగం

- ఎల్లంపల్లి, దేవాదుల, సీతారామ నుంచి సాధ్యమైనంత మేర ఎత్తిపోతలు
- సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డలో ఎన్డీఎస్ఏ సూచనలు పాటించాలి
- పరిహారం, పునరావాసం చెల్లింపులు వేగవంతం చేయాలి
- గూడెందొడ్డి పంప్డ్‌స్టోరేజీకి కన్సల్టెంట్‌ను నియమించాలి
- నీటిపారుదల శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డితో కలిసి ఉన్నతస్థాయి సమీక్ష

హైదరాబాద్:గోదావరి జలాలను గరిష్ట స్థాయిలో వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎల్లంపల్లితో పాటు దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల నుంచి సాధ్యమైనంత మేరకు ఎత్తిపోతలు చేపట్టాలన్నారు. రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డితో కలిసి నీటి పారుదల శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో

మిగతా 2లో..

మిల్లర్ల నుంచి బకాయిలు వసూలు చేయండి

- ఇందుకోసం విధివిధానాల రూపకల్పన
- వారి బ్లాక్‌మెయిల్‌ను ఎట్టి పరిస్థితిలో సహించం
- ధాన్యం నిల్వకు ఐదు నియోజకవర్గాల్లో సైలో బ్యాగ్ నిర్మాణాలు
- డిఫాల్టర్ల మిల్లులను మహిళలకు అప్పగించాలి
- పౌరసరఫరాల సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి

ఆర్మీ రిక్రూట్‌మెంట్‌లో యువతకు ప్రోత్సాహం ఇవ్వాలి

- అవసరమైన శిక్షణ ఇవ్వడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉంది
- సీఎం రేవంత్‌తో లెఫ్టినెంట్ జనరల్ సి.రాజేష్ పుష్కర్ భేటీ

2లో..

క్యూర్‌లో ఇందిరమ్మ ఇళ్లకు

శ్రీకారం

18 టవర్ల నిర్మాణాలకు నేడు భూమిపూజ

హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో పేదల సొంతింటి కల నెరవేరే దిశగా మరో కీలక అడుగు త్వరలోనే పడనుంది. అత్యంత ఖరీదైన ప్రాంతంలోని భూమిలో ఇందిరమ్మ టవర్స్ నిర్మించేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. ఇటీవల దరఖాస్తుల గడువు 15 వరకు పెంచారు. నేడు కుదరకపోతే ఈ వారంలో భూమి పూజ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇందుకు కేపీహెచ్‌బీలోని మలేషియన్ టౌన్‌షిప్ ఎదురుగా ఉన్న హౌసింగ్ బోర్డుకు చెందిన స్థలంలో బహిరంగ సభకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగానే సీఎం రేవంత్‌రెడ్డి.. టవర్లకు సంబంధించిన

మిగతా 2లో..

సీఎం సోదరుల భూకుంభకోణం ముమ్మాటికీ నిజం

- మేం టి హబ్‌ను తెస్తే..వారు అనుముల హబ్స్‌తో దోపిడీ చేస్తున్నారు
- మరోసారి కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులు భూకుంభకోణాలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపణలు గుప్పించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. 'ఇన్నోవేటర్ ఆఫ్ ది సెంచరీ'గా అనుముల కొండల్ రెడ్డిని ప్రకటించాలని ఎద్దేవా చేశారు. నిజమైన స్టార్టప్‌లు ఎదగాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి దక్కాలని తాము కష్టపడి టి హబ్‌ను 'ను నిర్మిస్తే... సీఎం రేవంత్ రెడ్డి మాత్రం తన కుటుంబ ప్రయోజనాల కోసం 'అనుముల హబ్స్' ఏర్పాటు చేయడంలో బిజీగా ఉన్నారని విమర్శించారు. ఇది ఫ్యామిలీ-రన్.. ఫ్యామిలీ-డ్రైవ్.. జీరో ఇన్నోవేషన్.. జీరో ఎంప్లాయీస్ స్కామ్ అంటూ ఆరోపించారు. అనుముల సోదరుల్లో

మిగతా 2లో..

అసత్య ప్రచారంతో ప్రజలను పక్కదోవ పట్టించొద్దు

- ప్రభుత్వం నిబంధనల ప్రకారమే భూకేటాయింపులు
- కేటీఆర్ చెబుతున్న రూ.200 కోట్లు ఎక్కడివో చెప్పాలి
- నీటి వాటాల్లో బీఆర్ఎస్ వైఖరి వల్లే తెలంగాణకు నష్టం
- అసత్యాలను ప్రచారం చేయడం కేటీఆర్‌కు అలవాటే..
- మీడియా సమావేశంలో మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్ :నగరంలో భూ కేటాయింపుల వ్యవహారంపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. భూ కేటాయింపులపై భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణలపై మంత్రి శ్రీధర్‌బాబు స్పందించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎకరా భూమిని రూ.90 లక్షలకే కేటాయించారని, తమ ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఎకరా కోటిన్నర లెక్కన కేటాయించినట్లు స్పష్టం చేశారు. ఐదు ఎకరాల భూమిని రూ.7.5 కోట్లకు ఇచ్చామని చెప్పిన శ్రీధర్‌బాబు.. కేటీఆర్ చెబుతున్న రూ.200 కోట్ల లెక్కలు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలని డిమాండ్ చేశారు. అసత్య ప్రచారంతో ప్రజలను పక్కదోవ పట్టించొద్దని కేటీఆర్‌కు మంత్రి సూచించారు. హిల్ట్ పాలసీతో హైదరాబాద్ ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని.. పారిశ్రామికవేత్తలను

మిగతా 2లో..

NTA NET

నీట్ పేపర్ లీక్‌పై

20వేల పేజీల ఛార్జిషీట్..

విచారణకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టు సిద్ధం

న్యూఢిల్లీ :నీట్ యూజీ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారం ఇటీవల దేశాన్ని కుదిపేసింది. ఈ కేసులో సీబీఐ దాఖలు చేసిన ఛార్జిషీట్‌ను దిల్లీలోని ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ కోర్టు పరిగణనలోకి తీసుకుంది. 13 మంది నిందితులపై దాదాపు 20 వేల పేజీల ఛార్జిషీట్‌ను సమర్పించినట్లు సమాచారం. "360 మంది సాక్షులు, 422 డాక్యుమెంట్లు, 43 భౌతిక సాక్ష్యాలను అభియోగపత్రంలో పొందుపర్చాం"

మిగతా 2లో..

ఇళ్ల కేటాయింపులో తెలంగాణ రాష్ట్రానికి

ప్రాధాన్యం ఇవ్వండి

పేదలకు ఇళ్ల సౌకర్యం పెంచండి • కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్‌కు మంత్రి పొంగులేటి వినతి

న్యూఢిల్లీ,ఆగస్ట్12 :ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ కింద తెలంగాణ రాష్ట్రానికి సమగ్ర ప్రాతిపదికన ఒకేసారి 11,56,915 ఇళ్లను కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను పొంగులేటి కలిసి ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు. గతంలో ముఖ్యమంత్రి . రేవంత్‌రెడ్డి రాసిన లేఖను ఈ సందర్భంగా పొంగులేటి గుర్తుచేశారు. రాష్ట్రంలో ఇళ్ల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్రవ్యాప్తంగా 'ఆవాస్ ప్లస్ 2024' యాప్ ద్వారా అత్యంత పారదర్శకంగా ఇంటింటి సర్వే నిర్వహించామని మంత్రి పొంగులేటి వివరించారు. ఈ సర్వేలో 11.56 లక్షలకు పైగా గ్రామీణ పేద కుటుంబాలు ఇళ్లకు అర్హులుగా తేలాయని తెలిపారు. వీటికి సంబంధించి సూపర్ చెక్, అనర్హుల తొలగింపు ప్రక్రియలన్నీ ఏడాది క్రితమే పూర్తయినప్పటికీ, కేంద్రం నుంచి లక్ష్యాల ప్రకటనలో జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు.

మిగతా 2లో..

షార్ట్‌కట్ కోసం వెంపర్లాడితే నష్టమే

- అర్థవంతమైన మార్గంలో సాగితేనే మంచిది
- జెన్‌జీలకు ప్రధాని మోడీ సూచన
- కోవింద్ సూచనలు దేశాన్ని కొత్త దిశలో నడిపించనున్నాయి
- మాజీరాష్ట్రపతి బయోగ్రఫీ' ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్' ఆవిష్కరించిన ప్రధాని

న్యూఢిల్లీ,ఆగస్ట్12 : ప్రధాని నరేంద్ర మోదీ జెన్‌జీ యువతకు కీలక సూచన చేశారు. షార్ట్‌కట్ కోసం వెంపర్లాడితే నష్టపోయే ప్రమాదమే ఎక్కువని ప్రధాని హెచ్చరించారు. జీవితంలో ముందుకుసాగే క్రమంలో అర్థవంతమైన మార్గాలను ఎంచుకోవాలని హితవు పలికారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆత్మకథ పుస్తకం విడుదల సందర్భంగా ఆయన మాట్లాడారు. కొందరు వ్యక్తులు వేగంగా గమ్యాన్ని చేరుకునేందుకు ఫుట్‌బ్రిడ్జ్‌లను వాడకుండా రైల్వే ట్రాక్‌లను దాటుతుంటారని మోదీ గుర్తుచేశారు. అలాంటి వారికోసమే రైల్వే స్టేషన్లలో బోర్డులపై ప్రదర్శించే హెచ్చరికలు జీవిత పాఠాలను నేర్పుతాయన్నారు. మన ఆలోచనలపై ప్రభావం చూపించే ఇన్‌ఫ్లుయెన్సర్లు, రీల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలి. మీరు ముందుకు వెళ్లే మార్గం కావాలనుకుంటే.. మీరు ఆరాధించే వ్యక్తుల ఆత్మకథ చదవండని సూచించారు.

ఇటీవల కాలంలో మోదీ జెన్‌జీ యువతతో కనెక్ట్ అయ్యేలా తన సోషల్ మీడియా యాక్టివిటీలో మార్పులు చేసుకుంటున్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో సెల్ఫీ వీడియోలను పోస్టు చేస్తున్నారు.

మిగతా 2లో..

100% టారిఫ్‌ల అంశాన్ని ట్రంప్-మోదీ చూసుకుంటారు

ఆ సమస్యను వారివురూ చర్చించి పరిష్కరించుకుంటారు : పీటర్ నవారో

వాషింగ్టన్ :రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు అంశంపై ట్రంప్ మోదీ చర్చించి సమస్యను పరిష్కరించుకుంటారని ట్రంప్ సలహాదారు పీటర్ నవారో తెలిపారు. ఇరువురు నేతలకు మంచి సంబంధాలు ఉన్నాయని చెప్పారు. ఈ విషయంలో ఎవరు జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఉక్రెయిన్‌పై రష్యా దాడి తర్వాత భారత్ ఆ దేశం నుంచి చమురు కొనుగోళ్లను భారీగా పెంచిందని నవారో చెప్పారు. యుద్ధానికి ముందు రష్యా చమురు వ్యాపారంలో భారత్ పెద్దగా భాగస్వామి కాదని, తర్వాత కొనుగోళ్లు గణనీయంగా పెరిగాయని తెలిపారు. రష్యా చమురు ఉత్పత్తులను భారత్ కొనడం ద్వారా

మిగతా 2లో..

యశ్వంత్ వర్మ దోషే..

- మాజీ జడ్జి ఇంట్లో భారీగా నోట్ల కట్టలు లభించిన కేసులో తేల్చిన కమిటీ
- పార్లమెంటులో నివేదిక సమర్పణ

న్యూఢిల్లీ,ఆగస్ట్12:ఇంట్లో భారీగా నోట్ల కట్టలు లభించిన కేసులో ఢిల్లీ హైకోర్టు మాజీ జడ్జి యశ్వంత్ వర్మ దోషిగా తేలారు. అతడిపై మోపిన అభియోగాలు అన్నీ నిజమేనని లోక్‌సభ ప్యానెల్ నిర్ధరించింది. అయితే, ఈ విషయంలో అతడిపై ఏ చర్యలు తీసుకుంటారనే విషయంలో ఇంకా స్పష్టత లేదు. ఢిల్లీ హైకోర్టు మాజీ జడ్జి, రిటైర్డ్ జస్టిస్ యశ్వంత్ వర్మ ఢిల్లీలోని 30 తుగ్లక్ రోడ్డులోని

మిగతా 2లో..

పార్లమెంట్‌లో చర్చకు సిద్ధం
ప్రతి ప్రశ్నకూ సమాధానం చెబుతా :అమిత్ షా
2లో..

ఎల్బీనగర్ పీఎస్‌లో కానిస్టేబుల్ ఆత్మహత్య
పోలీస్ స్టేషన్ ఎదుట కుటుంబ సభ్యుల ఆందోళన
2లో..

కేరళ పేరు మార్పు బిల్లుకు రాజ్యసభ ఆమోదం
2లో..

మహిళా బిల్లుకు ఓకే.. డీలిమిటేషన్‌కు విజయ్ నో
అసెంబ్లీ సమావేశాల్లో తమిళనాడు ప్రభుత్వం వరుస తీర్మానాలు
2లో..

విపక్షాల అభ్యంతరం.. విదేశీ విరాళాల బిల్లు జేపీసీకి..

రేవంత్ సోదరుల భూకుంభకోణం ముమ్మాటికీ నిజం

ఒకరైతే చాలు.. ఎటువంటి ప్రశ్నలు లేకుండా వందల కోట్లు విలువైన భూములు దక్కించుకోవచ్చంటూ సెటైర్ విసిరారు. 'సున్నా పెట్టుబడితో టెస్సరాక్ట్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్ అనే డిఫెన్స్ కంపెనీ పెట్టి, రాత్రికి రాత్రే కనీసం రూ.200 కోట్ల లాభం ఆర్జించినందుకు 'ఇన్నోవేటర్ ఆఫ్ ది సెంచరీ'గా అనుముల కొండల్ రెడ్డిని ప్రకటించాల్సిందే. శ్రీధర్ బాబు, రేవంత్ రెడ్డి.. తెలంగాణలోని లక్షలాది మంది నిరుద్యోగ యువతకు కూడా ఈ అద్భుతమైన 'బిజినెస్ మోడల్' ఏంటో నేర్పించండి. వందల కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని ఇంత చౌకగా ఎలా పొందాలో శిక్షణ ఇవ్వండి. ఈ మ్యాజిక్ ట్రిక్ కేవలం అనుముల కుటుంబానికే ఎందుకు పరిమితం కావాలి? తెలంగాణ యువత మొత్తానికి ఈ 'అనుముల హబ్' అవకాశాన్ని కల్పించండి' అంటూ ఎక్స్‌లో కేటీఆర్ సెటైరికల్ కామెంట్స్ చేశారు.

అసత్య ప్రచారంతో ప్రజలను పక్కదోవ పట్టించొద్దు

భయపెట్టడం, తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదని హితవు పలికారు. నీటి వాటాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోమని మంత్రి స్పష్టం చేశారు. జీఆర్ఎంబీ సమావేశానికి హాజరై తెలంగాణకు రావాల్సిన నీటి వాటాల కోసం బలంగా వాదిస్తామని శ్రీధర్‌బాబు వెల్లడించారు.అసత్యాలతో ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారంటూ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు మండిపడ్డారు. పారిశ్రామిక వేత్తలను భయపెట్టడం కేటీఆర్‌కు మంచిది కాదని అన్నారు. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడం సరైనది కాదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడికి హితవు పలికారు. హిల్ట్ పాలసీతో హైదరాబాద్ ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని.. పారిశ్రామికవేత్త లను భయపెట్టడం, తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదని హితవు పలికారు. నీటి వాటాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోమని మంత్రి స్పష్టం చేశారు. జీఆర్ఎంబీ సమావేశానికి హాజరై తెలంగాణకు రావాల్సిన నీటి వాటాల కోసం బలంగా వాదిస్తామని శ్రీధర్‌బాబు వెల్లడించారు. తమపై ఉన్న కోపాన్ని తెలంగాణ ప్రజలపై చూపవద్దని ఆయనకు సూచించారు. బీఆర్ఎస్ గోబెల్స్ ప్రచారాన్ని ప్రజలు నమ్మలేద పేర్కొన్నారు. అందుకే ఎంపీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించారని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు.

విపక్షాల అభ్యంతరం

విదేశీ విరాళాల బిల్లు జేపీసీకి..

న్యూఢిల్లీ : లోక్‌సభలో ఇటీవల ప్రవేశపెట్టిన విదేశీ విరాళాల నియంత్రణ చట్టం సవరణ బిల్లుపై ప్రతిపక్షాలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రతిపాదిత బిల్లును సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపించాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన తీర్మానాన్ని లోక్‌సభ ఆమోదించింది. మొత్తం 31 మంది ఎంపీలతో జేపీసీ కమిటీ ఏర్పాటు చేయగా.. ఇందులో 21 మంది లోక్‌సభ, పది మంది రాజ్యసభ సభ్యులు ఉండనున్నారు.విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (సవరణ) బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని కాంగ్రెస్ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ పేర్కొన్నారు. మైనారిటీలు, ఎన్జీవోలను లక్ష్యంగా చేసుకొని ప్రభుత్వం దీనిని తీసుకొచ్చిందని, తక్షణమే ఉపసంహరిం చుకోవాలని డిమాండ్ చేశారు. ఈ బిల్లును విపక్షాలన్నీ వ్యతిరేకిస్తున్నాయని సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ స్పష్టం చేశారు. దీంతో కేంద్రమంత్రి కిరణ్ రిజిజు స్పందిస్తూ.. చట్టపరమైన కార్యాచరణ లేకుండా విదేశీ నిధులను దేశంలోకి అనుమతించలేమన్నారు. మైనారిటీలను లక్ష్యంగా చేసుకునేలా ఎలాంటి నిబంధనలు ఇందులో లేవని, ఈ విషయంలో విపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయన్నారు.

పార్లమెంట్‌లో చర్చకు సిద్ధం

ప్రతి ప్రశ్నకూ సమాధానం చెబుతా :అమిత్ షా

న్యూఢిల్లీ :పార్లమెంటు కార్యకలాపాలకు పదేపదే అడ్డంకులు ఏర్పడుతున్న నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. ప్రతిష్టంభనకు తెరదించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. అన్ని అంశాలపై చర్చించేందుకు తాను సిద్ధమని స్పష్టం చేశారు. అయితే సభలో చర్చ జరగాలా? ఆందోళన కొనసాగాలా? అనేది ప్రతిపక్షమే నిర్ణయించుకోవాలన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. చర్చకు సిద్ధంగా ఉన్న ప్రతిపక్ష ఎంపీలు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాయాలని సూచించారు. అలా చేస్తే మధ్యాహ్నం 3 గంటలకు చర్చ ప్రారంభించవచ్చని.. రాత్రి వరకు చర్చ కొనసాగించేందుకు తాను సిద్ధమన్నారు. అవసరమైతే గురువారం మధ్యాహ్నం 3 గంటల వరకు కూడా చర్చను కొనసాగిద్దామని తెలిపారు. ప్రతిపక్షం అడిగే ప్రతి ప్రశ్నకూ సమాధానం ఇస్తానని షా చెప్పారు. పార్లమెంటులో "కనిపించడం లేదు", "పారిపోయారు" వంటి పదాలు ఉపయోగించడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ఢిల్లీలో విద్యార్థులపై లాఠీఛార్జి ఘటనపై చర్చకు రావాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని ఉద్దేశించి సవాల్ చేశారు.

కేరళ పేరు మార్పు బిల్లుకు రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ,ఆగస్ట్12 :కేరళ రాష్ట్రం పేరును అధికారికంగా కేరళంగా మార్చే పక్రియలో మరో కీలక అడుగు పడింది. కేరళ పేరు మార్పు బిల్లుకు రాజ్యసభ బుధవారం ఆమోదం తెలిపింది. దీంతో లోక్‌సభ, రాజ్యసభ రెండింటిలోనూ బిల్లు ఆమోదం పొందింది. 'కేరళ బిల్లు-2026'ను లోక్‌సభ మంగళవారం ఎలాంటి చర్చా లేకుండానే ఆమోదించింది. రాష్ట్రం పేరును 'కేరళం'గా మార్చాలని కోరుతూ కేరళ శాసనసభ 2024లో తీర్మానం చేసింది. మలయాళంలో రాష్ట్రాన్ని సాధారణంగా 'కేరళం'గా పిలుస్తుండగా, రాజ్యాంగంలోని అధికారిక పేరు మాత్రం 'కేరళ' అనే కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో మలయాళ స్థానిక ఉచ్ఛారణకు అనుగుణంగా అధికారిక పేరును మార్చాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. ఈ ప్రతిపాదనకు కేంద్ర మంత్రివర్గం 2026 ఫిబ్రవరిలో ఆమోదం తెలిపింది. అనంతరం రాజ్యాంగంలోని ఆర్టికల్-3 ప్రకారం అవసరమైన పక్రియను పూర్తి చేస్తూ పేరు మార్పు బిల్లును పార్లమెంట్ ముందుకు తీసుకువచ్చారు. రెండు సభల్లోనూ బిల్లు ఆమోదం పొందడంతో, తదుపరి రాజ్యాంగపరమైన పక్రియ పూర్తయిన తర్వాత రాష్ట్రం అధికారిక పేరు 'కేరళం'గా మారనుంది. .

మళ్లీ పెరిగిన బంగారం ధరలు

న్యూఢిల్లీ:గత రెండు రోజుల నుంచి బంగారం ధరలు పెరుగుతూ పోతున్నాయి. వరుసగా పెరగడం ఆందోళన కలిగిస్తోంది. శ్రావణమాసం కావడంతో ధరలు పెరగడంపై మహిళలు పెదవి విరుస్తున్నారు. బుధవారం 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారంపై 1,040 రూపాయలు.. 22 క్యారెట్ల బంగారంపై 950 రూపాయలు..18 క్యారెట్ల బంగారంపై 770 రూపాయలు పెరిగింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం.. ఉదయం 11 గంటల ప్రాంతంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 1,54,860 రూపాయల వద్ద.. 22 క్యారెట్ల బంగారం ధర 1,41,950 రూపాయల వద్ద.. 18 క్యారెట్ల బంగారం ధర 1,16,140 రూపాయల వద్ద ట్రేడ్ అవుతోంది.

గోదావరి జలాల గరిష్ట వినియోగం

బుధవారం సమీక్ష నిర్వహించారు. జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) సూచనల మేరకే సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల్లో నీరు నిల్వ చేయడం లేదని, ఈ విషయంలో ఎన్డీఎస్ఏ సూచనలు పాటించాలన్నారు. మేడిగడ్డతో పాటు సుందిళ్ల బ్యారేజీలోనూ అనేక లోపాలు ఉన్నట్లు తేలిందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఈ విషయంలో ఎన్డీఎస్ఏతో సంప్రదించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. దేవాదుల నుంచి గతంలో ఎన్నడూ లేని విధంగా 9 పంపులతో ఎత్తిపోతలు చేపట్టామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల నుంచి ఎత్తిపోతలకు సంబంధించి ఏవైనా చిన్న చిన్న సమస్యలుంటే అధికారులు వాటి పరిష్కారంపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని సీఎం సూచించారు. పలు ప్రాజెక్టుల కింద ఒకట్రెండు గ్రామాలు, కొద్ది పాటి వ్యవసాయ భూములకు పరిహారం చెల్లింపు అంశాలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే చెల్లించేందుకు కార్యాచరణ రూపొందించాలని సీఎం ఆదేశించారు. నీటి పారుదల, రెవెన్యూ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ముంపు గ్రామాలు, పరిహారం, పునరావాసానికి సంబంధించి వాస్తవ నివేదిక రూపొందించాలని సీఎం ఆదేశించారు. తక్షణ ప్రభావం పడే గ్రామాలకు వెంటనే పరిహారం చెల్లించాలని సీఎం సూచించారు. అధికారులు ఆ పనులను పూర్తి చేస్తే బస్వాపూర్, గౌరవెల్లి ప్రాజెక్టుల్లో నీరు నింపే అవకాశం ఉంటుందని సీఎం తెలిపారు. గట్టు, గూడెందొడ్డి ఎత్తిపోతల సామర్థ్యం పెంపునకు సంబంధించి సమగ్ర అధ్యయనం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గూడెందొడ్డి పంప్డ్‌స్టోరేజీ ప్రాజెక్టుకు సంబంధించి కన్సల్టెంట్ నియమించాలని సీఎం ఆదేశించారు. సమీక్షలో సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి, సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్, రాష్ట్ర నీటి పారుదల శాఖ కార్యదర్శి ఈ.శ్రీధర్, ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివ కుమార్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మిల్లర్ల నుంచి బకాయిలు వసూలుచేయండి

హైదరాబాద్ : మిల్లర్లు బకాయిపడిన ధాన్యం విలువకు సంబంధించిన మొత్తాన్ని వసూలు చేయాల్సిందేనని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వ్యాపార దృక్పథంతో మిల్లులు నడిపే వారితో సానుకూలంగా ఉంటామని, ఉద్దేశపూర్వకంగా ఎగవేతలకు ప్రయత్నించే వారితో కఠినంగా వ్యవహరిస్తామని సీఎం హెచ్చరించారు. పౌరసరఫరాల శాఖపై ఆ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో కలిసి సీఎం రేవంత్ రెడ్డి ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో బుధవారం సమీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వం రూ.వేల కోట్ల బకాయిలకు అవకాశం ఇచ్చి.. తిరిగి ఆ తప్పిదాన్ని తమ ప్రభుత్వానికి అంటగట్టే ప్రయత్నం చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ఇప్పటికే బకాయిల వసూలులో కొంత పురోగతి ఉందని, అయితే ప్రతి ధాన్యం గింజకు చెందిన బకాయిని వసూలు చేయాల్సిందేనన్నారు. బకాయిల వసూలుకు సంబంధించి విధివిధానాల రూపొందించాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. విధివిధానాల రూపకల్పన పూర్తయిన తర్వాత ఆ నివేదికను మంత్రివర్గ ఉప సంఘానికి సమర్పించాలని సీఎం సూచించారు. మంత్రివర్గ ఉప సంఘం పరిశీలన అనంతరం ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మొండి బకాయిదారులుగా మారిన మిల్లర్లకు కేటాయించే ధాన్యాన్ని మహిళా సంఘాలకు కేటాయించి మిల్లింగ్ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రతి సీజన్‌లో ధాన్యం నిల్వకు ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో ఇప్పటి నుంచే తగు కార్యాచరణ రూపొందించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ధాన్యం భారీగా వచ్చే నల్గొండ, సూర్యాపేట, నిజామాబాద్, పెద్దపల్లి, కామారెడ్డి జిల్లాల్లో సైలో బ్యాగ్ నిర్మాణాలను పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో సైలో బ్యాగ్ నిర్మాణాలకు నియోజకవర్గానికి 50 నుంచి 100 ఎకరాల భూమిని కేటాయిస్తామని సీఎం తెలియజేశారు. వీటి నిర్మాణానికి సంబంధించి రెవెన్యూ, పౌరసరఫరాలు, మహిళా సంక్షేమ శాఖల మంత్రులతో సమావేశం ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. వీబీ జీ రామ్ జీ లో ఫ్లాట్‌పాంల నిర్మాణానికి అవకాశం ఉన్నందున, విశాలమైన ఫ్లాట్‌పాంలు నిర్మించి జర్మన్ టెంట్లతో ధాన్యం నిల్వకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని సీఎం సూచించారు. మండల, గ్రామ స్థాయిలో ఉన్న ప్రైవేటు గోదాములు, ధాన్యం నిల్వకు ఉపయోపపడే కల్యాణ మండపాలు, పాత థియేటర్లు, ఇతర షెడ్లను ముందుగానే గుర్తించి ధాన్యం నిల్వకు లీజుకు తీసుకోవాలని సీఎం సూచించారు. సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి, పౌరసరఫరాల సంస్థ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, సౌత్ ఇండియా రైస్‌మిల్లర్స్ తూడి దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీరిక్రూట్‌మెంట్‌లో యువతకు ప్రోత్సాహం ఇవ్వాలి

హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని భారత ఆర్మీ సదరన్ కమాండ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ సి.రాజేష్ పుష్కర్ మర్యాదపూర్వకంగా కలిశారు. భారత ఆర్మీ చేపట్టే వివిధ నియామకాల్లో తెలంగాణ యువతను ప్రోత్సహించే విధంగా కలిసి పనిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా సీఎం తెలియజేశారు. ఆర్మీ నియామకాల్లో స్థానిక యువతకు భారీ అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఆసక్తి చూపుతున్న, అనువైన జిల్లా కేంద్రాల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. దీనిపై లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ సానుకూలంగా స్పందించారు. దేశ వ్యాప్తంగా నిర్వహించే వివిధ ఆర్మీ రిక్రూట్మెంట్‌లకు ముందు ఆయా తెలంగాణ జిల్లా కేంద్రాల్లో యువతకు శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేశారు. అలాగే, విపత్తు నిర్వహణలో ఆర్మీ పాత్రపైనా సీఎం చర్చించారు. రాష్ట్రంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో రెస్క్యూ ఆపరేషన్లు, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, పునరావాస చర్యల్లో ఆర్మీ యంత్రాంగం మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని కోరారు. తెలంగాణలో విపత్తు పరిస్థితుల్లో ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలని స్థానిక ఆర్మీ అధికారులను ఆదేశిస్తామని లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ తెలిపారు. సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్టును లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ కొనియాడారు. హైదరాబాద్ నగరాన్ని రక్షించడానికి, కాలుష్యాన్ని తగ్గించడానికి, చారిత్రక వైభవాన్ని తిరిగి తెచ్చేందుకు మూసీ నది పునరుజ్జీవనం అవసరమని పేర్కొన్నారు. ఈ భేటీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మేజర్ జనరల్ శ్రీనివాస్ రావు, ఇతర ఆర్మీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

'సర్' ధృవీకరణ పత్రంగా ఫ్యామిలీ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు ఒప్పుకోం

కార్డు డేటా ఆధారంగా సర్టిఫికెట్ జారీ చేసేలా ఆదేశాలు ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఈసీఐ క్లారిటీ ఇచ్చింది. 'సర్'లో ధ్రువీకరణకు ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ ఆమోదించడానికి కుదరదని స్పష్టం చేసింది. ఆ సర్టిఫికెట్ రేషన్‌కార్డుతో సమానమని కేంద్ర ఎన్నికల ప్రధానాధికారి (సీఈసీ) పేర్కొన్నారు.

తెలంగాణలో పెరిగిన పోలింగ్ కేంద్రాలు

హైదరాబాద్: తెలంగాణలో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణకు ఎన్నికల కమిషన్ ఆమోదం తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా 368 పోలింగ్ కేంద్రాలను పెంచి.. వాటి సంఖ్యను 36,353గా ఖరారు చేసింది. అత్యధికంగా హైదరాబాద్ జిల్లాలో 4,094 పోలింగ్ కేంద్రాలు ఉండగా.. అతి తక్కువగా 308 పోలింగ్ కేంద్రాలు ములుగు జిల్లాలో ఉన్నాయి. కుటుంబసభ్యులందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేలా మార్పులు, చేర్పులు జరిగాయి.

నీట్ పేపర్ లీక్‌పై సీబీఐ 20వేల పేజీల ఛార్జిషీట్..

అని సీబీఐ అధికారి ఇటీవల ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కేసులోని అభియోగాలపై న్యాయస్థానం గురువారం నుంచి వాదనలు వినే అవకాశం ఉంది.ఈ కేసులోని సాక్షుల పేర్లు మీడియాలో వెలుగుచూస్తున్నాయని, వారిలో కొందరు మైనర్లు కూడా ఉండొచ్చని కోర్టు దృష్టికి సీబీఐ తీసుకెళ్లింది. సాక్షుల పేర్లు వెల్లడి కావడంపై కోర్టు అసహనం వ్యక్తం చేసింది. ప్రస్తుతం ఛార్జిషీట్‌లో మాత్రమే ఉన్న అంశాలను బహిర్గతం చేయడంగ్ర్భాంతికరమని పేర్కొంది. ఇలాంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించింది. నీట్ లీకేజీ ఆందోళనల నేపథ్యంలో.. పరీక్ష పత్రాల లీకేజీ బాధ్యులకు త్వరితగతిన కఠిన శిక్ష పడేలా చూసేందుకు కేంద్ర ప్రభుత్వం ఫాస్ట్‌ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.

షార్ట్‌కట్ కోసం వెంపర్లాడితే నష్టమే..

యువత వాడే భాషను ఉపయోగిస్తున్నారు. అదే సమయంలో రీల్స్‌కే పరిమితం కాకుండా కెరీర్‌పైనా దృష్టిపెట్టాలని సూచించారు. ఇదిలా ఉంటే.. కోవింద్ రాసిన పుస్తకావిష్కరణ కార్యక్రమం ఢిల్లీలో జరిగింది.

కోవింద్ సూచనలు దేశాన్ని కొత్త దిశలో నడిపించనున్నాయి

భారత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ బయోగ్రఫీని ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్: మై లైఫ్, మై స్ట్రగుల్స్' పుస్తకాన్ని బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా కోవింద్‌తో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని మోదీ గుర్తుచేసుకున్నారు. రాష్ట్రపతిగా కోవింద్ అందించిన మార్గదర్శకత్వం, తనపై చూపిన ఆప్యాయత, ఆత్మీయత తనకు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. ఒకే దేశం-ఒకే ఎన్నిక దిశలో రామ్‌నాథ్ గొప్ప కృషి చేశారని, ఆయన చేసిన సూచనలు దేశాన్ని కొత్త దిశలో నడిపించనున్నాయని తెలిపారు. 'నాకు కోవింద్ చాలా కాలంగా తెలుసు. ఆయన సామర్థ్యాలను నేను సుదీర్ఘకాలంగా తెలుసుకునే అవకాశం లభించింది. ఈ ఆత్మకథ భారత ప్రజాస్వామ్యం, సమాజానికి చిరస్మరణీయ వారసత్వంగా నిలుస్తుందన్నారు.

వేటగాళ్ల ఉచ్చుకు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ బలి

అడవి జంతువుల వేట కోసం అమర్చిన కరెంట్ తీగ తగిలి నవీన్ మృతి.. ముగ్గురిపై కేసు నమోదు..

బూర్గంపహాడ్ ఆగస్టు 12 : అడవి జంతువులను వేటాడేందుకు అక్రమంగా అమర్చిన విద్యుత్ తీగే ఓ అటవీశాఖ ఉద్యోగి ప్రాణాలను బలిగొంది. అడవి జంతువుల వేటకు అమర్చిన విద్యుత్ ఉచ్చును గుర్తించి, దానిని ఏర్పాటు చేసిన వారిని పట్టుకునేందుకు వెళ్లిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ (ఎఫ్‌బీఓ) బానోత నవీన్ అదే విద్యుత్ తీగకు తగిలి మృతి చెందిన విషాద ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం నకిరేపేట గ్రామ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. మంగళవారం రాత్రి నకిరేపేట గ్రామ పరిధిలో కొంతమంది వ్యక్తులు అడవి జంతువులను వేటాడేందుకు విద్యుత్ తీగలు అమర్చినట్లు అటవీశాఖ అధికారులకు సమాచారం అందింది. దీంతో డీఆర్ఓ కురుసం అనార్కలి, ఎఫ్‌బీఓ బానోత నవీన్, సిబ్బందితో కలిసి సంఘటనా ప్రాంతానికి వెళ్లి వేటగాళ్ల కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో అడవి జంతువుల కోసం అమర్చిన విద్యుత్ తీగ నవీన్‌కు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. నవీన్ మృతికి కారణమైన విద్యుత్ ఉచ్చును ఏర్పాటు చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఆవుల నాగిరెడ్డి, దాసరి నరేష్, తాటి వీరబాబుపై చర్యలు తీసుకోవాలని డీఆర్ఓ అనార్కలి బుధవారం ఉదయం బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా బూర్గంపహాడ్ పోలీసులు కేసు నమోదు చేశారు. పాల్వంచ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సతీష్ దర్యాప్తు చేస్తున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు దర్యాప్తులో వెల్లడికానున్నాయి. అడవి జంతువుల వేటకు అమర్చిన అక్రమ విద్యుత్ ఉచ్చులు మనుషుల ప్రాణాలకూ ఎంతటి ప్రమాదకరమో ఈ ఘటన మరోసారి స్పష్టం చేసింది.

ఆ మూడు అంశాలను అజెండా నుంచి తొలగించండి

కోరింది. తెలంగాణ ప్రాజెక్టుల టిఏసి అనుమతుల వివరాల అంశం కూడా వద్దని తెలిపింది. సిడబ్ల్యూసి తదితర సంస్థలు ఇచ్చిన అనుమతుల సమీక్ష అంశంపైనా ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ అంశాలపై ఇప్పటికే జీఆర్ఎంబీలో విస్తృతంగా చర్చించామని వెల్లడించింది. గతంలో ఏపీ అభ్యంతరాలను సిడబ్ల్యూసి పరిశీలించి తిరస్కరించిందని తెలంగాణ సర్కార్ వాదించింది. సిడబ్ల్యూసి అవార్డు, మార్గదర్శకాల ప్రకారమే ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చినట్లు స్పష్టం చేసింది. మూడు అంశాలను అజెండా నుంచి డ్రాప్ చేయాలని జీఆర్ఎంబీకి తెలంగాణ సర్కార్ లేఖ రాసింది. సవరించిన అజెండా విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. ఇదిలావుంటే ఈ ఎజెండాపై వారం క్రితమే మాజీమంత్రి హరీష్ రావు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. అజెండా అంశాలను ఎలా అంగీకరిస్తారని ప్రశ్నించారు.

ఇళ్ల కేటాయింపులో తెలంగాణ రాష్ట్రానికి
ప్రాధాన్యం ఇవ్వండి

తెలంగాణలో గత 12 ఏళ్లుగా పేదలకు ఇళ్ల నిర్మాణం నిలిచిపోయి తీవ్రమైన డిమాండ్ ఉందని తెలిపారు. ఒకేసారి ఈ ఇళ్లన్నింటినీ మంజూరు చేయాలని కోరారు. కేంద్ర వాటా, సాధారణ రాష్ట్ర వాటాతో సంబంధం లేకుండా ప్రతి పేద కుటుంబం ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఇందుకు అవసరమైన నిధులను ఇప్పటికే రాష్ట్ర బ్జడెట్‌లో కేటాయించినట్లు స్పష్టం చేశారు. కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను తెలంగాణలో పర్యటించాలని పొంగులేటి సాదరంగా ఆహ్వానించారు. స్వయంగా రాష్ట్రానికి వచ్చి ఖఓంజ-ఉ 2.0 కింద ఇళ్ల కేటాయింపును ప్రకటిస్తే, తెలంగాణలోని గ్రామీణ పేదలకు కొండంత అండగా నిలుస్తుందని చెప్పుకొచ్చారు. అది చరిత్రాత్మక ఘట్టంగా మారుతుందని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తూ తెలంగాణలో పర్యటించేందుకు అంగీకరించారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ఎంపీలు మల్లు రవి, వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, సురేశ్ షెట్కార్, రామ సహాయం రఘురాం రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్‌తో పాటు తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ. గౌతమ్ తదితరులు ఉన్నారు రాష్ట్రవ్యాప్తంగా 'ఆవాస్ ప్లస్?2024' యాప్ ద్వారా అత్యంత పారదర్శకంగా ఇంటింటి సర్వే నిర్వహిం చామని మంత్రి పొంగులేటి వివరించారు. ఈ సర్వేలో 11.56 లక్షలకు పైగా గ్రామీణ పేద కుటుంబాలు ఇళ్లకు అర్హులుగా తేలాయని తెలిపారు. వీటికి సంబంధించి సూపర్ చెక్, అనర్హుల తొలగింపు పక్రియలన్నీ ఏడాది క్రితమే పూర్తయినప్పటికీ, కేంద్రం నుంచి లక్ష్యాల ప్రకటనలో జాప్యం జరుగుతోందన్నారు. తెలంగాణలో గత 12 ఏళ్లుగా పేదలకు ఇళ్ల నిర్మాణం నిలిచిపోయి తీవ్రమైన డిమాండ్ పేరుకుపోయినందున, ఒకేసారి ఈ ఇళ్లన్నింటినీ మంజూరు చేయాలని కోరారు. ఇకపోతే కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను ఇకపోతే కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను తెలంగాణలో పర్యటించాల్సిందిగా పొంగులేటి సాదరంగా ఆహ్వానించారు. స్వయంగా ఇళ్ల కేటాయింపును ప్రకటిస్తే, తెలంగాణలోని గ్రామీణ పేదలకు కొండంత అండగా నిలుస్తుందని, అది చారిత్రాత్మక ఘట్టంగా మారుతుందని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, తెలంగాణలో పర్యటించేందుకు అంగీకరించారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ఎంపీలు మల్లు రవి, వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, సురేష్ షెట్కార్, రామ సహాయం రఘురాం రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్‌తో పాటు తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ. గౌతమ్ తదితరులు ఉన్నారు.

యశ్వంత్ వర్మ దోషే..

ప్రభుత్వ భవనాల్లో నివాసం ఉంటున్నాడు. గత ఏడాది మార్చి 14-15 తేదీల మధ్య అతడి ఇంట్లో అగ్నిప్రమాదం జరిగింది. దీంతో అగ్నిమాపక సిబ్బంది అక్కడికి వెళ్లి మంటలను ఆర్పేశారు. ఈ ఘటనకు సంబంధించి అప్పట్లో కొన్ని ఫొటోలు బయ టపడ్డాయి. సంచలన విషయాలు వెలుగు చూశాయి. అగ్నిప్రమాదం జరిగిన యశ్వంత్ వర్మ ఇంట్లో భారీగా నోట్ల కట్టలున్నాయి. ఇంటి స్టోర్ రూమ్‌లో ఈ నోట్ల కట్టలు చాలా వరకు కాలిపోయాయి. కొన్ని ధ్వంసమయ్యాయి. అవన్నీ రూ.500 నోట్ల కట్టలే. ఈ అంశం వివాదాస్పదం కావడంతో పోలీసులు, ఇతర అధికారులు ఆ ఇంటికి వెళ్లి ఆ ప్రదేశాన్ని సీజ్ చేశారు. అప్పటికే ఇంట్లోని సాక్షాలు తారుమారు అయ్యాయి. ఫొటోల్లో కనిపించిన కరెన్సీ నోట్లు ఆ సమయానికి అక్కడ లేవు. మొదట ఈ నోట్ల కట్టలకు, తనకు సంబంధం లేదని యశ్వంత్ వర్మ చెప్పాడు. అసలు, ఈ నోట్లు తన ఇంటికి సంబంధం లేదని చెప్పాడు. అయితే, ఒక రిటైర్డ్ జడ్జి ఇంట్లో భారీగా నోట్ల కట్టలు కనిపించడం సంచలనంగా మారింది. జడ్జిల అవినీతి అంశం తెరమీదకు వచ్చింది. దీంతో ఈ అంశంపై పెద్ద దుమారం రేగింది. చివరకు దీనిపై పార్లమెంట్ స్పందించింది. ఈ అంశంపై విచారణ జరిపేందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఒక ప్యానెల్ ఏర్పాటు చేశారు. ఈ ప్యానెల్.. ఈ అంశంపై విచారణ జరిపింది. ఈ విచారణ తర్వాత అతడిని ప్యానెల్ దోషిగా గుర్తించింది.

100 శాతం టారిఫ్‌ల అంశాన్ని ట్రంప్-మోదీ చూసుకుంటారు

ఆ దేశానికి పరోక్షంగా లాభం చేకూరిందని గతంలో తాను పేర్కొన్నట్లు చెప్పారు. అయితే తన వ్యాఖ్యలపై భారత్‌లో సామాజిక మాధ్యమాల ద్వారా తీవ్ర విమర్శలు వచ్చాయని నవారో తెలిపారు. సమస్యలను పరిష్కరించుకోవడానికి ఇలాంటి స్పందనలు ఉపయోగపడవని సూచించారు. రష్యా నుంచి చమురు, సహజ వాయువు కొనుగోలు చేసే దేశాలపై భారీ సుంకాలు విధించేలా అమెరికాలో లిండ్సే గ్రాహమ్ బిల్లు ప్రతిపాదించారు. దీనికి ఆమోదం లభిస్తే.. రష్యా నుంచి ఇంధనం కొనుగోలు చేసే దేశాల ఉత్పత్తులపై 100 శాతం వరకు సుంకం విధించే అధికారం ట్రంప్‌నకు దక్కే అవకాశం ఉంది. రష్యా నుంచి పెద్దఎత్తున భారత్ ముడిచమురు కొనుగోలు చేస్తుండటంతో ఈ ప్రతిపాదనపై ఆందోళన నెలకొంది. అయితే మోదీ, ట్రంప్ మధ్య చర్చలతో ఈ వివాదానికి పరిష్కారం లభిస్తుందని నవారో విశ్వాసం వ్యక్తం చేశారు.

కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌పై తెలంగాణ హైకోర్టు స్టే

హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో స్టే విధించిన ఉన్నత న్యాయస్థానం.. తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

మహిళా బిల్లుకు ఓకే.. డీలిమిటేషన్‌కు విజయ్ నో

చెన్నై :అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా తమిళనాడు ప్రభుత్వం వరుస తీర్మానాలను ప్రవేశపెడుతోంది. మొన్న రాష్ట్రగీతం, నిన్న నీట్.. నేడు డీలిమిటేషన్‌పై తీర్మానాలను తీసుకువచ్చింది. నియోజకవర్గాల పునర్ వ్యవస్థీకరణ కోసం కేంద్రం తీసుకువచ్చిన బిల్లును వ్యతిరేకించింది. అదే సమయంలో మహిళా రిజర్వేషన్‌కు మద్దతు ఇచ్చింది. ప్రస్తుతమున్న 543 సీట్లతోనే దానిని అమలు చేయాలని విజయ్ ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.తమిళనాడు వంటి దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణను విజయవంతంగా అమలు చేశాయని ఈ సందర్భంగా సీఎం విజయ్ అన్నారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే నష్టం వాటిల్లొచ్చని హెచ్చరించారు. "ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ స్థానాలను అలాగే కొనసాగించాలి. ప్రతి రాష్ట్రానికి ప్రస్తుతం కేటాయించిన స్థానాలను శాశ్వతం చేయాలి. రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలి" అని కేంద్రం ముందు మూడు డిమాండ్లు ఉంచారు.మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్లను 2029 సార్వత్రిక ఎన్నికలకు ముందే కల్పించడానికి పార్లమెంటు ఆమోదం కోసం కేంద్ర ప్రభుత్వం మరోసారి ప్రయత్నిస్తోంది. 543 లోక్‌సభ నియోజకవర్గాలను పునర్విభజించి 816కి పెంచే ప్రతి పాదనపైనా అడుగు ముందుకు వేయాలని చూస్తోంది. ఈ సమయంలో తీర్మానాన్ని ప్రవేశపెట్టడం గమనార్హం.

ఎల్బీనగర్ పీఎస్‌లో కానిస్టేబుల్ ఆత్మహత్య

పోలీస్ స్టేషన్ ఎదుట కుటుంబ సభ్యుల ఆందోళన

హైదరాబాద్,ఆగస్ట్12 : ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కలకలం రేపింది. రాత్రి విధుల్లో ఉన్న కానిస్టేబుల్ జె.సాయి కుమార్ బుధవారం తెల్లవారు జామున ఏసీపీ కార్యాలయంలోని రెస్ట్ రూమ్‌లో ఉరి వేసుకున్నట్టు సిబ్బంది గుర్తించారు. వెంటనే సమీపంలోని కామినేని ఆసుపత్రికి తరలించగా.. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్టు ధృవీకరించారు. పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. 2024 బ్యాచ్‌కు చెందిన సాయికుమార్‌ను.. ప్రస్తుతం ఈ-కాప్స్ డ్యూటీ కోసం ఎల్బీనగర్ ఏసీపీ కార్యాలయానికి అటాచ్ చేశారు. కర్మన్‌ఘాట్‌లో స్నేహితులతో కలిసి ఓ గదిలో ఉంటున్న సాయికుమార్ ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. మరో స్టేషన్ ఎదుట మృతుని కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. సాయికుమార్ ఆత్మహత్య చేసుకోలేదని, రక్తపు మరకలు ఎలా వచ్చాయని పోలీసులతో వాగ్వాదానికి దిగారు. వందలాది మంది పీఎస్ వద్దకు చేరుకుని ధర్నా నిర్వహించారు. ఒక దశలో పీఎస్‌లోకి దూసుకెళ్లి కంప్యూటర్, ప్రింటర్ ధ్వంసం చేశారు. ఉద్రిక్తత నెలకొనడంతో భారీగా పోలీసుల మోహరించారు.

పీఆర్సీని వెంటనే ప్రకటించాలి

యూఎస్పీసీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

చంద్రుగొండ, ఆగస్టు 12 భద్రాద్రి న్యూస్): ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పీఆర్సీని ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ యూఎస్పీసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రెండో దశ పోరాటంలో భాగంగా బుధవారం చంద్రుగొండ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ముఖ్యమంత్రికి సంబంధించిన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కోశాధికారి ఎస్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యలు అనేకం పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. వెంటనే పీఆర్సీని ప్రకటించి అమలు చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న కరవుభత్యం బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి, సీపీఎస్‌ను రద్దు చేయాలని కోరారు. అదేవిధంగా టీజీఎల్ఐ, జీపీఎఫ్ తదితర పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, ఉపాధ్యాయుల ఇతర సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అన్ని తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహించి, సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రాలు సమర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఎన్. కిరణ్‌కుమార్, అధ్యక్షులు ఏ. శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఎం. శరత్‌బాబు, బి. బిచ్చు, జి. హనుమ, టి. శ్రీరాములు, ఎన్. కౌశల్య, బి. అనిత, ఈ. శ్రీనివాసరావు, ఎల్. నరేష్, జి. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వైరా ఫోటోగ్రఫీ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

- ఎన్నికల్లో మండల అధ్యక్షుడిగా బట్ట కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా కాకాటి వినోద్ కుమార్, తేలపుట ప్రసన్న ఎన్నికయ్యారు

వైరా, ఆగస్టు 12, (భద్రాద్రి న్యూస్) : వైరా నియోజకవర్గ పట్టణ మున్సిపాలిటీ గిరిజన సంక్షేమ భవన్ లో బుధవారం జరిగిన వైరా ఫోటోగ్రఫీ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఎన్నికల్లో వైరా మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా బట్ట కృష్ణ, ప్రధాన కార్యదర్శిలుగా కాకాటి వినోద్ కుమార్, తేలపుట ప్రసన్న ఎన్నికయ్యారు. అనంతరం అధ్యక్షుడు బట్ట కృష్ణ మాట్లాడుతూ ఫోటో, వీడియో గ్రాఫర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, అసోసియేషన్ అభివృద్ధికి అందరి సహకారంతో ముందుకు సాగుతామని తెలిపారు. ఈ నూతన కమిటీ లో గౌరవ అధ్యక్షుడిగా ఏపూరి రాజారావు, ఉపాధ్యక్షులుగా ఎల్లంపల్లి రవి, చీకటి మళ్లీ చలపతిరావు, సహాయ కార్యదర్శులుగా తడకమాల వెంకటేశ్వరరావు, బత్తుల విజయ్, కుటుంబ భరోసా నిర్వాహకుడిగా కొత్తపల్లి వెంకటేశ్వరరావు ఎన్నికయ్యారు. జిల్లా కమిటీ సభ్యులు ఎక్కిరాల శ్రీనివాసరావు , ముత్యాల నాగేశ్వరరావు నాయకత్వంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తేలపుట నాగేశ్వరరావు, ఆదూరి ప్రభాకర్, ఆదూర్ కిరణ్, తడకమళ్ళ వెంకటేశ్వర్లు, ఎక్కిరాల బాబురావు, రాంబాబు, ప్రవీన్, గొడ్ల ప్రశాంత్, ప్రభ, కిషోర్, అనిల్, సతీష్, అయ్యప్ప, గద్వాల రవి, రేచర్ల నాగరాజు, సనా శ్రీను, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

పాలడుగులో ఎంపీపీ ఎస్ పాఠశాలను సందర్శించిన ఎంఈఓ - చావా శ్రీనివాసరావు

వైరా ఆగస్టు 12,(భద్రాద్రి న్యూస్) : వైరా మండలం పాలడుగు గ్రామంలో ఎం పి పి ఎస్ పాఠశాలను బుధవారం మండల విద్యాశాఖ అధికారి చావా శ్రీనివాసరావు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ పాలడుగు ఎంపీపీ ఎస్ పాఠశాలలో నిర్వహణ పరిశీలించి మొత్తం 57 మంది విద్యార్థులు నమోదు కాగా సందర్శించిన రోజున 49 మంది విద్యార్థులు హాజరయ్యారు. తరగతి గదులను పరిశీలించగా నాలుగవ, ఐదవ తరగతుల్లో ముఖ్యంగా ఇంగ్లీష్ సబ్జెక్టులో బోధన, అభ్యసన కార్యక్రమాలను పరిశీలించడం జరిగింది చదివే సామర్థ్యం మూడో తరగతి విద్యార్థుల పట్టణ సామర్థ్యాన్ని పరిశీలించగా అది బాగున్నట్లు గమనించడం జరిగింది. పారిశుద్ధ్యం గురించి పరిశీలించగా పాఠశాలలోని పరిశుభ్రత, పారిశుధ్య సౌకర్యాలను పరిశీలించడం జరిగింది. బెటర్ గానే అనిపించింది. మరుగుదొడ్లను పరిశీలించగా మరుగుదొడ్ల పరిస్థితి, పరిశుభ్రతను గమనించడం జరిగింది. విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించగా మొత్తం 57 మంది విద్యార్థులకు గాను సందర్శించిన రోజున 49 మంది విద్యార్థులు హాజరయ్యారు. విద్యా కార్యక్రమాలు తరగతి గది బోధన ప్రక్రియలను పరిశీలించడం జరిగింది. మూడవ తరగతి విద్యార్థులు మంచి పట్టణ సామర్థ్యాన్ని ప్రదర్శించారు. తరగతిగది బోధన, పారిశుద్ధ్యం, విద్యార్థుల హాజరపై తగ్గిన శ్రద్ధతో పాఠశాల సంతృప్తిగా పనిచేస్తుంది. సందర్శకుని సూచనలు పరిశీలించగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరును మరింత మెరుగుపరచడం, పాఠశాల పారిశుధ్యం, మరుగుదొడ్లను పరిశుభ్రంగా నిర్వహించడం, విద్యార్థుల పఠన నైపుణ్యాలను మరింత బలోపేతం చేయటంపై నిరంతరం దృష్టి సారించాలి అని మండల విద్యాశాఖ అధికారి చావా శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కారుమంచి దయాకర్ రావు తోటి ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

విధి నిర్వహణలో అటవీ అధికారి మృతి..

మాజీ ఎంపీపీ దేవుల నాయక్‌ను పరామర్శించిన రాములు నాయక్

కారేపల్లి, ఆగస్టు 12(భద్రాద్రి న్యూస్ రాములు): విధి నిర్వహణలో విద్యుత్ ఘాతానికి గురై అటవీ అధికారి నవీన్ మృతి చెందడం తీవ్రంగా బాధ కలిగించిందని మాజీ వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ అన్నారు. కారేపల్లి మండలానికి చెందిన మాజీ ఎంపీపీ బానోత్ దేవుల నాయక్ కుమారుడు, అటవీశాఖ అధికారి నవీన్ విధి నిర్వహణలో విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ భద్రాచలం వెళ్లారు. అక్కడ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం మృతుని తండ్రి మాజీ ఎంపీపీ బానోత్ దేవుల నాయక్‌ను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుమారుడిని కోల్పోయిన దుఃఖంలో ఉన్న దేవుల నాయక్ కుటుంబ సభ్యులకు రాములు నాయక్ మనోధైర్యం కల్పించారు. నవీన్ మృతి కుటుంబానికి తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. అనంతరం అటవీశాఖ జిల్లా అధికారి (డీఎఫ్ఓ)తో మాట్లాడిన రాములు నాయక్ ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. విధి నిర్వహణలో జరిగిన ప్రమాదంపై ఆరా తీసి, కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాల గురించి చర్చించారు. మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ వెంట మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, సర్పంచ్ ధరావత్ మంగిలాల్, మాజీ సర్పంచ్ వాంకుడోత్ కృష్ణ, సీనియర్ నాయకులు వాంకుడోత్ గోపాల్, అజ్మీరా వీరన్న, ఏన్కూరు నాయకులు బానోత్ సురేష్ ఉన్నారు.

ఆగస్టు 22న జిల్లా సబ్ జూనియర్స్ బాల్ బ్యాట్మెంటన్ టీమ్స్ ఎంపిక

జిల్లా సెక్రెటరీ బొంతు శ్రీనివాసరావు

ఖమ్మం ప్రతినిధి, జూలై 27 (భద్రాద్రి న్యూస్): బాల్ బ్యాట్మెంటన్ సబ్ జూనియర్స్ క్రీడాకారుల టీమ్స్ ఎంపిక ఈనెల 22 న ఉదయం 9:00 గంటలకు కల్లూరు పీఎం శ ఎస్ హెచ్ ఆర్ ఐ గవర్నమెంట్ హై స్కూల్ లో పురుషులు,మహిళలు టీంలకు సెలక్షన్స్ ఉంటాయని బాల్ బ్యాట్మెంటన్ ఖమ్మం జిల్లా సెక్రెటరీ బొంతు శ్రీనివాసరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ టీం లో ఎంపికలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు వేజెళ్ల సురేష్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ అమరేశ లింగయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఉన్నం నాగేశ్వరావు పాల్గొంటారని ఆయన తెలిపారు. క్రీడాకారులను ఎంపికలను కల్లూరు వ్యాయామ ఉపాధ్యాయులు, వ్యాయామ దర్శకులు సహకారంతో నిర్వహిస్తారని తెలిపారు. జనవరి 2, 2011 ముందు పుట్టిన క్రీడాకారులు సబ్ జూనియర్స్ కు క్రీడలకు అర్హులవుతారని తెలిపారు. . ఉమ్మడి జిల్లాలో క్రీడాకారులందరూ పురుషులు, మహిళలు తమ ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికెట్లతో సకాలంలో హాజరుకావాలని కోరారు. ఎంపికైన జట్లను తెలంగాణ బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 28 నుండి 30 వరకు హైదరాబాద్ బీహెచ్ఈఎల్ వాణి విద్యానికేతన్ స్కూల్ నందు జరిగే సబ్ జూనియర్స్ ఇంటర్ డిస్ట్రిక్ట్ టోర్నమెంటుకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి పంపిస్తామని తెలిపారు. మూడు రోజులపాటు జరిగే ఇంటర్ డిస్టిక్ టోర్నమెంట్లో వసతి, భోజన సదుపాయాలు తెలంగాణ బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ కల్పిస్తారని పేర్కొన్నారు. మరి మరిన్ని వివరాలకై ఈ నెంబర్ను 98852 82930 సంప్రదించాలని కోరారు.

పాల్వంచలో ఒకేరోజు రెండు చోరీలు..

- లబోదిబోమంటున్న పట్టణవాసులు..
- ఐదు తులాల బంగారం, రూ.30 వేల నగదు అపహరణ..
- మార్కెట్‌లో నాలుగు ఏసీలు చోరీ...

పాల్వంచ, ఆగస్టు12 (భద్రాద్రి న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,పాల్వంచ పట్టణంలో ఒకేరోజు రెండు వేర్వేరు ప్రాంతాల్లో దొంగతనాలు జరిగిన ఘటన ప్రజల్లో ఒక్కసారిగా భయాందోళన రేపింది. పట్టణంలోని ఒడ్డుగూడెం ప్రాంతంలో ఓ ఇంట్లో చొరబడిన గుర్తుతెలియని దుండగులు సుమారు ఐదు తులాల బంగారు ఆభరణాలతో పాటు రూ.30 వేల నగదును ఎత్తుకెళ్లినట్లు సమాచారం. ఈ ఘటనపై బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మరోవైపు పట్టణంలోని మార్కెట్ పరిధిలో నాలుగు ఏసీ మిషన్లు చోరీకి గురైనట్లు కేసు నమోదైంది. వాణిజ్య సముదాయం లేదా సంబంధిత ప్రాంగణంలో అమర్చిన ఏసీ యూనిట్లను రామవరం కు చెందిన నలుగురు మహిళల దొంగలు దొంగతనం చేసినట్లు సమాచారం. వారు దొంగతనం చేసిన ఏసీ యూనిట్లను ధ్వంసం చేసి పట్టణంలోని పాత ఇనుప కొట్టులలో అమ్మినట్లు సమాచారం. వాటి విలువ సుమారు రెండు లక్షలు ఉంటుందని అంచనా.. ఒకేరోజు పట్టణంలోని వేర్వేరు ప్రాంతాల్లో చోరీలు జరగడంతో స్థానికుల్లో భయాందోళన మొదలైంది. వరుస చోరీల నేపథ్యంలో రాత్రి వేళల్లో పోలీసుల గస్తీని మరింత పెంచాలని ప్రజలు కోరుతున్నారు. రెండు ఘటనలపై పోలీసులు కేసులు నమోదు చేసి, సీసీ కెమెరాల ఫుటేజీతో పాటు ఇతర ఆధారాలను పరిశీలిస్తూ నిందితుల కోసం గాలింపు చేపట్టినట్లు తెలుస్తోంది. పట్టణంలో ఎవరైనా అనుమానితులు కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలని ఎప్పటికప్పుడు పోలీస్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని పట్టణ ఎస్సై టి నాగరాజు తెలిపారు.

భజన బృందానికి సన్మానం

చంద్రుగొండ భద్రాద్రి న్యూస్: వారం రోజుల క్రితం భద్రాచలంలో జరిగిన రెండు తెలుగు రాష్ట్రాల భజన పోటీలలో పోకలగూడెం భజన భక్త బృందం రెండవ బహుమతి కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా మంగళవారం పోకల గూడెం గుడి ఆవరణంలో ఆలయ చైర్మన్ మేడిపోయిన లక్ష్మణ్ వారిని సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లోనే పోకలగూడెం భజన బృందం రెండో స్థానం కైవసం చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో ఇంకా మంచి స్థాయికి ఎదిగి మరెన్నో విజయాలు లభించి గ్రామ పేరు, ప్రతిష్టను కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భజన బృందం సభ్యులతో పాటు భక్తులు పాల్గొన్నారు..

లంబాడా ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక రాందాస్ నాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

- భారతీయ గోర్ బంజారా పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు బానోత్ దుర్గాప్రసాద్ నాయక్ డిమాండ్

కారేపల్లి,ఆగస్టు 12(భద్రాద్రి న్యూస్ రాములు): లంబాడా సామాజిక వర్గానికి చెందిన వైరా ఎమ్మెల్యే, గిరిజన ముద్దుబిడ్డ మాలోత్ రాందాస్ నాయక్‌కు వెంటనే మంత్రి పదవి ఇవ్వాలని భారతీయ గోర్ బంజారా పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు బానోత్ దుర్గాప్రసాద్ నాయక్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జూలూరుపాడులో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బానోత్ దుర్గాప్రసాద్ నాయక్ మాట్లాడుతూ గిరిజన సమస్యలపై నిరంతరం పోరాడుతున్న నాయకుడు రాందాస్ నాయక్ అని అన్నారు. తండాల అభివృద్ధి, గిరిజన బిడ్డల భవిష్యత్తు కోసం నిరంతరం ప్రజల పక్షాన నిలుస్తూ పోరాటాలు చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 40 లక్షల మంది లంబాడా, గోర్ బంజారా ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా రాందాస్ నాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు. గిరిజనుల సమస్యలను ప్రభుత్వ స్థాయిలో మరింత బలంగా వినిపించేందుకు ఆయనకు మంత్రి పదవి కల్పించడం సముచితమని అన్నారు. రాందాస్ నాయక్‌కు మంత్రి పదవి విషయంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, లంబాడా ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని బానోత్ దుర్గాప్రసాద్ నాయక్ కోరారు. ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి బోడ రవి నాయక్, వైరా ఇన్‌చార్జి గణేష్ నాయక్, జూలూరుపాడు మండల గౌరవ అధ్యక్షుడు నరసింహ నాయక్, టేకులపల్లి మండల అధ్యక్షుడు గుగులోత్ రమేష్ నాయక్, పాల్వంచ పట్టణ అధ్యక్షుడు కార్తీక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

45వ డివిజన్ సమస్యలు పరిష్కరించండి

మేయర్ కు వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్ నరేష్

పాల్వంచ, ఆగస్టు12 (భద్రాద్రి న్యూస్): కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ పట్టణంలోని 45 వా డివిజన్ సమస్యలు పరిష్కరించాలని బుధవారం కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రజావాణి కార్యక్రమంలో మేయర్ గణేష్ , కమిషనర్ ను 45వ డివిజన్ కార్పొరేటర్ నరేష్ కలిసి వినతిపత్రం సమర్పించి సమస్యలు వివరించారు. డివిజన్ లోని ప్రధానమైన సమస్యలు పరిష్కరించాలని కోరారు. వీధిలైట్లు, డ్రైనేజ్ వ్యవస్థ సీసీ రోడ్లు కొన్నిచోట్ల లేవని ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వారికి వివరించారు.

నవీన్ కుటుంబానికి కోటి పరిహారం ఇవ్వాలి

- అటవీ సిబ్బందికి ప్రత్యేక రక్షణ చట్టం తేవాలి: అజ్మీరా వీరన్న

కారేపల్లి, ఆగస్టు 12 (భద్రాద్రి న్యూస్ రాములు): విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కారేపల్లి మండలానికి చెందిన అటవీ అధికారి బానోత్ నవీన్ కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా గిరిజన నాయకుడు అజ్మీరా వీరన్న డిమాండ్ చేశారు. నవీన్ కుటుంబానికి రూ.కోటి నష్టపరిహారం ఇవ్వడంతో పాటు ఆయన భార్యకు ప్రభుత్వ ఉద్యోగం, పిల్లలకు ఉచిత విద్య అందించాలని కోరారు. కుటుంబానికి అవసరమైన సంక్షేమ, పునరావాస సదుపాయాలను వెంటనే కల్పించాలని అన్నారు. అక్రమ వేటగాళ్లపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు విద్యుత్ ఉచ్చులతో వన్యప్రాణుల వేటకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. రాత్రివేళ విధులు నిర్వహించే అటవీ సిబ్బందికి ప్రత్యేక భద్రత కల్పించి, అవసరమైన రక్షణ పరికరాలు అందించాలని కోరారు. అటవీ సిబ్బంది భద్రతకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని అజ్మీరా వీరన్న కోరారు.

సీతారాం ఏచూరి ఆశయాల సాధనకు ప్రజా ఉద్యమాలే నిజమైన నివాళి

కారేపల్లి,ఆగస్టు 12(భద్రాద్రి న్యూస్ రాములు): భారతదేశంలోని నిర్దిష్ట పరిస్థితులకు మార్క్సిజాన్ని అన్వయిస్తూ అనేక ప్రజా ఉద్యమాలకు రూపకల్పన చేసిన నిజమైన విప్లవకారుడు సీతారాం ఏచూరి అని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు అన్నారు.బుధవారం సీతారాం ఏచూరి 74వ జయంతి కార్యక్రమాన్ని సీపీఎం సింగరేణి మండల కార్యదర్శి కే. నరేంద్ర అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమం నుంచి సీపీఎం అఖిల భారత కార్యదర్శిగా ఎన్నికయ్యే వరకు సీతారాం ఏచూరి సుదీర్ఘ ప్రస్థానం కొనసాగిందన్నారు. నిత్య అధ్యయనశీలిగా, పేదలు, కార్మిక వర్గం కోసం నిరంతరం కృషి చేసిన ఆయన జీవితం ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాజ్యాంగాన్ని మార్చేందుకు, స్వతంత్ర రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేసేందుకు పాలకులు ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రజల హక్కులను కాలరాస్తూ, ప్రజా సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తూ పేదలను మరింత పేదలుగా మారుస్తున్నారని ఆరోపించారు. దేశ ప్రయోజనాలను పక్కనపెట్టి విదేశీ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తున్న పాలకులు ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సీతారాం ఏచూరి లేకపోవడం భారత ప్రజానీకానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. మతోన్మాదం, నిరంకుశత్వం, ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరిచి ఉధృతమైన ప్రజా ఉద్యమాలు నిర్వహించడమే సీతారాం ఏచూరికి అందించే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. అనంతరం సీతారాం ఏచూరి చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు తలారి దేవప్రకాశ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మక్కా సీతారాములు, ప్రజానాట్యమండలి నాయకులు కరకపల్లి రాయమల్లు, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఆధర్ల వినయ్‌కుమార్, సీఐటీయూ నాయకులు ఆరెల్లి శ్రీరాములు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, సంపత్, సైదులు, బాబు తదితరులు పాల్గొన్నారు.

కె ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఎస్ ఆర్ రంగనాథ్ జయంతి

కోదాడ, ఆగస్టు 12(భద్రాద్రి న్యూస్): పద్మశ్రీ డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ 134వ జయంతి ని పురస్కరించుకొని స్థానిక కే.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో నేషనల్ లైబ్రేరియన్స్ డే ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.జి. హదాసరాణి భారతదేశ గ్రంథాలయ పితామహుడు పద్మశ్రీ డాక్టర్ ఎస్సార్ రంగనాథన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు సోషల్ మీడియాలో కాలక్షేపం చేయకుండా కళాశాల గ్రంథాలయంలోని పుస్తకాలను వినియోగించుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా కళాశాల గ్రంథాలయ శాస్త్ర అధ్యాపకులు లైబ్రేరియన్ మాతంగి యాకోబ్ మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలలో ఉన్న ఎన్నో విలువైన పుస్తకాలను చదివి జ్ఞానాన్ని సంపాదించుకోవాలని సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందిన తర్వాత డిజిటల్ లైబ్రరీ సౌకర్యం కూడా అందిస్తున్నామని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చందా అప్పారావు, అధ్యాపకులు బి.సైదిరెడ్డి, డాక్టర్ నిర్మలాకుమారి, ఫ్రాన్సిస్, సైదులు, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

చర్లకు డిగ్రీ కళాశాల ఎప్పుడు?

- ఉన్నత విద్య కోసం వలసలు..

ఏజెన్సీ విద్యార్థుల భవిష్యత్తుపై ఆందోళన

- కలెక్టర్ అంకిత్‌కు పీవైఎల్, పీడీఎస్‌యూ వినతిపత్రం.. సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్న హామీ

చర్ల, ఆగస్టు 12: భద్రాద్రి న్యూస్ : ఏజెన్సీ ప్రాంతమైన చర్ల మండలంలో వెంటనే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్), ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) నాయకులు జిల్లా కలెక్టర్ అంకిత్‌కు వినతిపత్రం సమర్పించారు. మండల పర్యటనకు వచ్చిన కలెక్టర్‌ను కలిసి విద్యార్థులు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా పీవైఎల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షుడు కామ్రేడ్ ముసలి సతీష్ మాట్లాడుతూ, చర్ల మండలంలో ఇప్పటికీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడం వల్ల ఇంటర్మీడియట్ పూర్తి చేసిన అనేక మంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిగ్రీ చదవాలంటే భద్రాచలం, కొత్తగూడెం, ఖమ్మం వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని, దీనివల్ల ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువును మధ్యలోనే నిలిపివేస్తున్నారని తెలిపారు. ఏజెన్సీ ప్రాంత విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చర్లలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని గతంలో పలుమార్లు మంత్రులు, జిల్లా కలెక్టర్ల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని విమర్శించారు. ప్రస్తుత జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రత్యేక చొరవ తీసుకుని చర్ల మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఇంటర్మీడియట్ పూర్తిచేసిన ప్రతి విద్యార్థికి స్వగ్రామానికి సమీపంలోనే ఉన్నత విద్య అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన జిల్లా కలెక్టర్ అంకిత్, సమస్యను పరిశీలించి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గొంది ముయ్యన్న, సంతపూర్ సురేష్, ప్రసాద్, శ్రీను, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

టీకాల విషయంలో నిర్లక్ష్యానికి తావులేదు”..

- క్షేత్రస్థాయిలోకి దిగిన డిప్యూటీ డీఎంహెచ్‌వో

- నూగూరు సబ్‌సెంటర్‌లో టీకాల కార్యక్రమం పర్యవేక్షణ.. తిప్పాపురం ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవల సమీక్ష.. గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా టీకాలు తీసుకోవాలని సూచన

వెంకటాపురం, ఆగస్టు 12: భద్రాద్రి న్యూస్ : జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయాలనే లక్ష్యంతో ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని ఎదిరా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో బుధవారం జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోరం క్రాంతి కుమార్ క్షేత్రస్థాయిలో పర్యటించి టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా నూగూరు సబ్‌సెంటర్‌లో నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పర్యవేక్షించిన ఆయన, గర్భిణులు, బాలింతలకు టీకాలు అందిస్తున్న విధానాన్ని పరిశీలించి వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం తిప్పాపురం ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ ప్రజలకు అందుతున్న వైద్య సేవలను సమీక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోరం క్రాంతి కుమార్ మాట్లాడుతూ, ప్రతి గర్భిణి, బాలింత ప్రభుత్వం నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిన్నారులను అంటువ్యాధుల నుంచి రక్షించడంలో టీకాలు అత్యంత కీలకమని పేర్కొన్నారు. జ్వరం, జలుబు లేదా ఇతర అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ వైద్యశాలను సంప్రదించి చికిత్స పొందాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ కోటిరెడ్డి, ఏఎన్ఎంలు స్వరూప, సరస్వతి, వెంకటరమణ, హెల్త్ అసిస్టెంట్లు రాఘవులు, మోహన్ కృష్ణ, రాజేష్‌తో పాటు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

నవీన్ మృతికి సర్పంచ్‌ల మండల అధ్యక్షుడు రంజిత్‌కుమార్ నివాళి

- మాజీ ఎంపీపీ దేవుల నాయక్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి

సింగరేణి, ఆగస్టు 12(భద్రాద్రి న్యూస్ రా ములు): సింగరేణి మండల మాజీ ఎంపీపీ బానోత్ దేవుల నాయక్ కుమారుడు, అటవీ శాఖలో బీట్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న బానోత్ నవీన్ విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందడం పట్ల సింగరేణి మండల సర్పంచ్‌ల అధ్యక్షుడు భూక్యా రంజిత్‌కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నవీన్ మృతదేహాన్ని సందర్శించిన భూక్యా రంజిత్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం దేవుల నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. చిన్న వయసులోనే నవీన్ మృతి చెందడం అత్యంత విషాదకరమని, కుటుంబానికి తీరని లోటని అన్నారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని రంజిత్‌కుమార్ తెలిపారు. మృతుడు నవీన్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ అపారమైన దుఃఖాన్ని భరించే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు.

అటవీశాఖ లాంఛనాలతో బీట్ అధికారి నవీన్ అంత్యక్రియలు

- నివాళులర్పించిన కలెక్టర్, డీఎఫ్ఓ, ఎమ్మెల్యే.. త్వరితగతిన ప్రభుత్వ ప్రయోజనాలు అందిస్తామని హామీ

కారేపల్లి, ఆగస్టు 12(భద్రాద్రి న్యూస్ రాములు): విద్యుత్ తీగలతో వన్యప్రాణులను వేటాడుతున్న వేటగాళ్లను అడ్డుకునే క్రమంలో విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందిన అటవీ బీట్ అధికారి బానోత్ నవీన్ అంత్యక్రియలు బుధవారం సింగరేణి మండలం వెంకట్యాతండాలో అటవీశాఖ లాంఛనాలతో నిర్వహించారు. సింగరేణి మాజీ ఎంపీపీ బానోత్ దేవుల నాయక్, వెంకట్యాతండా సర్పంచ్ బానోత్ బూలీ దంపతుల చిన్న కుమారుడైన నవీన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ అటవీశాఖ పరిధిలోని చెరువుసింగారం ప్రాంతంలో బీట్ అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. రెండు నెలల క్రితం అక్కడికి బదిలీపై వెళ్లిన ఆయన విధి నిర్వహణలోనే ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, స్థానికులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. మృతదేహాన్ని ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నవీన్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రభుత్వం మరియు అటవీశాఖ తరపున అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన నవీన్ కుటుంబానికి ప్రభుత్వం, అటవీశాఖ ద్వారా అందాల్సిన అన్ని ప్రయోజనాలను త్వరితగతిన అందించాలని కుటుంబ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు కోరారు. విధి నిర్వహణలో మృతి చెందిన ఉద్యోగి కుటుంబానికి రూ.కోటి పరిహారం అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గతంలో ఇచ్చిన హామీని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

కారేపల్లిలో భారీ ఊరేగింపు : నవీన్ మృతదేహాన్ని భద్రాచలం నుంచి కారేపల్లికి తీసుకువచ్చిన సందర్భంగా యువత భారీ ఊరేగింపు నిర్వహించింది. పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొని తమ తోటి మిత్రుడికి కన్నీటి నివాళులర్పించారు. భద్రాచలం ఆసుపత్రిలో ఉన్న నవీన్ మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ సందర్శించి నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి, సహకార సంఘం చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు పగడాల మంజుల, బానోత్ రాంమూర్తి, మండల అధ్యక్షుడు తోటకూరి రాంబాబు, నాయకులు నర్సింగ్ శ్రీనివాసరావు, అడ్డగోడ ఐలయ్య, పెద్దబోయిన ఉమాశంకర్, గుడిపూడి తిరుమలరావు, గుగులోత్ భీముడు, కడియాల సుధాకర్, ఈసాల నాగేశ్వరరావు, వాంకుడోత్ గోపాల్, సర్పంచులు భూక్య రంజిత్, బానోత్ హీరాలాల్, మేదరి వీరప్రతాప్, పొడుగు పెంటయ్య, ఈసాల వెంకటేశ్వర్లు, కల్తి భద్రయ్య, ధరావత్ మంగీలాల్, బీఆర్ఎస్ నాయకులు ముత్యాల సత్యనారాయణ, అడపా పుల్లారావు, లాకావత్ లక్ష్మణ్, వాంకుడోత్ జగన్, సీపీఎం నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు, కే. నరేంద్ర తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

తేగడ హైస్కూల్‌లో అసంపూర్తి భవనం..

- విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమా?

- రూ.16 లక్షల ప్రజాధనం వృథా.. ఐదేళ్లుగా నిలిచిపోయిన అదనపు తరగతి గదుల నిర్మాణం.. అధికారుల నిర్లక్ష్యంపై యువత, విద్యార్థుల ఆగ్రహం

చర్ల, ఆగస్టు 12 (భద్రాద్రి న్యూస్): చర్ల మండలంలోని తేగడ ప్రభుత్వ హైస్కూల్‌లో అదనపు తరగతి గదుల నిర్మాణం ఐదేళ్లుగా అసంపూర్తిగా ఉండిపోవడంతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. తరగతి గదుల కొరతతో నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులతో కలిసి స్థానిక యువత బుధవారం అసంపూర్తిగా నిలిచిన భవనం వద్ద ఆందోళన నిర్వహించింది. వెంటనే నిర్మాణాన్ని పూర్తి చేసి విద్యార్థుల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని, అధికారులను డిమాండ్ చేశారు. గ్రామస్తుల వివరాల ప్రకారం 2020--21 ఆర్థిక సంవత్సరంలో 15వ ఆర్థిక సంఘం (టీఈజీ) నిధుల నుంచి రూ.16 లక్షలు మంజూరు చేసి అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని ప్రారంభించారు. అయితే నిర్మాణ స్థలంపై విద్యుత్ హైటెన్షన్ లైన్ ఉండటంతో పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. నిర్మాణానికి ముందు స్థలాన్ని సమగ్రంగా పరిశీలించకుండా పనులు ప్రారంభించడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని గ్రామస్తులు తీవ్ర ఆరోపణలు చేశారు.పాఠశాల ఆవరణలో ప్రత్యామ్నాయంగా నిర్మాణం చేపట్టేందుకు తగినంత స్థలం ఉన్నప్పటికీ, అధికారులు సరైన ప్రణాళిక రూపొందించకపోవడం వల్ల ప్రజాధనం వృథా అవుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు విద్యార్థులు మాత్రం తగిన తరగతి గదులు లేక ఇబ్బందులు పడుతున్నారని, దీనికి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా యువ నాయకుడు పెద్దిరెడ్డి మాట్లాడుతూ, “విద్యార్థుల భవిష్యత్తుతో నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదు. వెంటనే నిర్మాణాన్ని పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలి” అని అన్నారు. యువ న్యాయవాది పరిటాల సంతోష్ మాట్లాడుతూ, “ప్రభుత్వ నిధులతో ప్రారంభించిన భవనం ఎందుకు అసంపూర్తిగా నిలిచిపోయిందో సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రజాధనం వృథా చేసిన వారిని వదిలిపెట్టకూడదు” అని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో విద్యార్థులు, శ్రీను, రాజు, పెద్దిరెడ్డి నిరంజన్ నవీన్, పరిటాల సంతోష్, మద్ది లక్ష్మీనరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్.సి అమలు చేయకపోతే ‘చలో అసెంబ్లీ’..

- ప్రభుత్వానికి ఉపాధ్యాయ సంఘాల హెచ్చరిక

- చర్ల తహసీల్దార్‌కు యు.ఎస్.పి.సి మెమోరాండం..

- పెండింగ్ బిల్లులు, పిఆర్ సీ, ఓ పి ఎస్,ఈ హెచ్ ఎస్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్

చర్ల, ఆగస్టు 12: భద్రాద్రి న్యూస్ : ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యు.ఎస్.పి.సి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మండల తహసీల్దార్‌కు వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా (టీఎస్ యు టీఎఫ్) జిల్లా అధ్యక్షుడు బి. మురళీమోహన్, (ఏటీఎం)నాయకుడు పి. నాగేశ్వరరావు, (టీఎస్ యు టీఎఫ్) నాయకుడు వి. బాలకృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు ఈ నెల 7న పాఠశాలల్లో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టామని, ఆగస్టు 12, 13 తేదీల్లో తహసీల్దార్లకు మెమోరాండాలు అందజేస్తున్నామని తెలిపారు. ఆగస్టు 19న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, 29న రాష్ట్ర కేంద్రంలో భారీ ధర్నా నిర్వహిస్తామని, అప్పటికీ సమస్యలు పరిష్కారం కాకపోతే ‘చలో అసెంబ్లీ’ కార్యక్రమానికి పిలుపునిస్తామని హెచ్చరించారు. ఉద్యమానికి ఉపాధ్యాయులు, ఉద్యోగులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉద్యోగుల పరిస్థితి మరింత దిగజారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం 22 నెలల (పి ఆర్ సి) బకాయిలను పెండింగ్‌లో ఉంచగా, ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 37 నెలలు గడిచినా పిఆర్ సీ పై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని విమర్శించారు. వెంటనే పిఆర్ సీ నివేదికను విడుదల చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని, ఉద్యోగుల ఆరోగ్య భద్రతకు సంబంధించిన ఈ హెచ్ ఎస్ అమలులో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం ఉద్యోగుల పోరాటం అంటే ప్రజల సంక్షేమం, ఉపాధ్యాయుల పోరాటం అంటే విద్యార్థుల చదువుల గురుకు వస్తాయని చెబుతోందని, కానీ ఉపాధ్యాయుల సమస్యలే విద్యారంగం, విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించినవని స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం 27 వేల పాఠశాలలను 4 వేలకే పరిమితం చేస్తామని ప్రకటించడం గిరిజన ప్రాంతాల విద్యపై తీవ్ర ప్రభావం చూపుతుందని, అనేక పాఠశాలలు మూతపడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్య వ్యవస్థ పరిరక్షణలో ప్రజలు, యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.కేజీబీవీ, ఎస్ఎస్ఏ ఉద్యోగులు దాదాపు 20 సంవత్సరాలుగా కనీస వేతనాలు లేకుండా పనిచేస్తున్నారని, వారికి తగిన వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి. నాగేశ్వరరావు, వి. బాలకృష్ణ, వసంత, పి. రాధ, టి. జలంధర్, సావిత్రి, యడమరాజు, హిమగిరి, ఎస్. బాలకృష్ణ, బి. సర్వేశ్వరరావు, ప్రదీప్, చిట్టిబాబు, రామారావు, పంతులు, జయప్రకాశ్, రవి, స్వర్ణలత, ప్రమీలిక, అమ్మాజీ, సమ్మక్క, సావిత్రి, సుజాత, వరలక్ష్మి, కృష్ణయ్య, వీర్రాజు, తాటి నరసింహారావు, జయలక్ష్మి, లక్ష్మీదేవి, పద్మావతి, హరిబాబు, రవికిషోర్, ఫిలిప్ తదితరులు పాల్గొన్నారు. అలాగే టాప్రా నాయకులు పి. నరసింహారావు, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు కూడా హాజరయ్యారు.

ప్రజా సమస్యలపై పోరాటమే సీపీఐ లక్ష్యం

- బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలి

: సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు

కారేపల్లి, ఆగస్టు 12 (భద్రాద్రి న్యూస్ రాములు): ప్రజా, రైతు, కార్మిక, యువజన, విద్యార్థి వ్యతిరేక విధానాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తక్షణమే విడనాడాలని సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు డిమాండ్ చేశారు. సీపీఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా చేపట్టిన ప్రజా పోరుయాత్ర ఏడో రోజు బుధవారం కారేపల్లి మండలంలోని చీమలపాడు, బాజి మల్లయ్యగూడెం గ్రామాల్లో కొనసాగింది. యాత్రకు ప్రజలు, స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమరజీవి భాగం నారాయణ 13వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం భాగం హేమంతరావు, పార్టీ నాయకులు భాగం నారాయణ స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భాగం హేమంతరావు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తున్న కమ్యూనిస్టు పార్టీకి ప్రజల ఆదరణ, మద్దతు రోజురోజుకూ పెరుగుతోందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ సామాన్య ప్రజలపై భారాలు మోపుతోందని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నా ప్రజల ఆదాయాలు మాత్రం పెరగడం లేదన్నారు. ఎన్నికల సమయంలో ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగ యువతను పట్టించుకోవడం లేదని విమర్శించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో, కార్మికుల హక్కులను పరిరక్షించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. సామాజిక ఐక్యతను దెబ్బతీసే ప్రయత్నాలను ప్రజలు ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డుకోవడంతో పాటు స్థానిక ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని హేమంతరావు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు ఎర్రబాబు, లతాదేవి, జిల్లా కార్యవర్గ సభ్యులు సింగ్ నరసింహారావు, రావి శివరామకృష్ణ, సీహెచ్ సీతామహాలక్ష్మి, మెడికంటి వెంకటరెడ్డి, జిల్లా సమితి సభ్యులు బత్తినేని నీరజ, ఉంగరాల సుధాకర్, గ్రామ శాఖ సీనియర్ నాయకులు పార్టీ అనంతరామయ్య, ముక్కసేని మోహన్‌రావు, దుద్దుకూరు వెంకటేశ్వరరావు, శాఖ కార్యదర్శి బొమ్మగాని మహేష్, రైతు సంఘం జిల్లా నాయకులు పుచ్చకాయల శ్రీనివాసరావు, వడ్డే వెంకటయ్య, బావ్‌సింగ్, ఆటో యూనియన్ నాయకులు మోహన్‌రావు, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు గోకర సైదులు తదితరులు పాల్గొన్నారు.